www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

సోమవారం | 21 | సెప్టెంబర్ | 2026 | పేజీలు: 08







# మహిళల ఆర్థిక పరిపుష్టికి కృషి

విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యం

ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్

రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

మదనాపూర్ ఊక చెట్టు వాగు బ్రిడ్జి ప్రారంభం


మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వాకిటి శ్రీహరి



వనపర్తి, అక్షిత ప్రతినిధి : విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యం అని, ప్రజా ప్రభుత్వంలో ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామని, రాష్టంలో కోటి మంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా చేయాల న్నది ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మదనాపూర్ మండలంలోని ఊకచెట్టివాగుపై నిర్మించిన హైలెవల్ బ్రిడ్జిని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహచర మంత్రి, రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం మదనాపురం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన పబ్లిక్ మీటింగ్లో మంత్రి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి నాయకత్వంలో దేవరకద్ర నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. వంద పడకల ఆసుపత్రి నిర్మాణంతో పాటుగా, డిగ్రీ కళాశాల, కురుమూర్తి దేవస్థానానికి రహదారి, వంతెనలు, ఊకచెట్టివాగుపై హైలెవల్ బ్రిడ్జి తదితర అభివృద్ధి పనులు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు గత పాలకులు ఊక చెట్టు వాగు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాన్ని ప్రారంభించి మధ్యలో వదిలేస్తే, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అడిగిన వెంటనే పెండింగ్ పనుల కోసం 6 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈరోజు ఈ బ్రిడ్జ్ ప్రారంభించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. అదేవిధంగా, ఎమ్మెల్యే కోరిన వెంటనే దేవరకద్ర నియోజకవర్గంలోని మదనాపూర్, కౌకుంట్ల, మూసాపేట మండలాల్లో మండల కార్యాలయ సముదాయాల నిర్మాణానికి మొత్తం రూ.49 కోట్ల నిధులు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ..మిగతా 2లో




# తాత్సారమెందుకు?



ఆర్టీఐ సమాచారంపై మల్లగుల్లాలు !

కమీషనర్ వెంకట కిషన్ సారు...!!

రికార్డులు మున్సిపాలిటీ వద్దే

హ్యాండోవర్ రిజిస్టర్‌లో అప్పగింతకు సంతకాలు

అయినా పాత కార్యదర్శి కోసం డీపీఓకు లేఖ

సమాచారాన్ని అందించడంలో మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్ రావు వ్యవహారశైలిపై ప్రశ్నలు

పటాన్‌చెరు, అక్షిత ప్రతినిధి : సమాచార హక్కు చట్టం కింద పౌరుడు కోరిన సమాచారాన్ని అందించేందుకు అధికారులు చట్టబద్ధమైన గడువులో చర్యలు తీసుకోవాల్సి ఉండగా.. ఇస్నాపూర్ పురపాలక సంఘంలో మాత్రం పాత రికార్డుల అన్వేషణ పేరుతో వ్యవహారం ఏళ్ల తరబడి కొనసాగుతున్నదా? ..మిగతా 2లో

# పారిశుద్ధ్య మెరుగుకు కృషి

పారిశుద్ధ్య ట్రై సైకిళ్ల పంపిణి

ఫాగింగ్ యంత్రాలను ప్రారంభం చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

2




# దేవరకద్రకు మహర్దశ

రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

రూ.134.98 కోట్లతో మీనుగోనిపల్లిలో రోడ్డు పనులకు, రూ.40 కోట్లతో ముచ్చింతలలో హై లెవెల్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన

కురుమూర్తి ఘాట్ రోడ్డు పనుల పరిశీలన

రూ.48 కోట్లతో కౌకుంట్ల, మూసాపేట, మదనాపూర్ మండలాల్లో సమీకృత కార్యాలయ సముదాయాలు





2

## పారిశుద్ధ్య మెరుగుకు కృషి

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆదివారం పారిశుధ్య కార్మికులకు నూతన ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, పాలకవర్గ సభ్యలతో కలిసి నగరపాలక సంస్థ 15 వ ఆర్థిక సంఘం, ఎంజిఎఫ్ కు చెందిన మొత్తం 47.83 లక్షల నిధులతో( ట్రైసైకిళ్ళు 21.30 లక్షలు, ఫాగింగ్ యంత్రాలు 26.33 లక్షల నిధులు) నూతనంగా కొనుగోలు చేసిన రెండు ఫాగింగ్ యంత్రాలను, 66 ట్రైసైకిళ్ళను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తన చేతుల మీదుగా ప్రారంభం చేశారు. డివిజన్ కు ఒకటి చొప్పున ట్రైసైకిళ్ళను కార్మికులకు పంపిణీ చేశారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మట్టి గణపతిని మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, పాలకవర్గ సభ్యలతో సహా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ పాలకవర్గ సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక పరిపుష్టికి కృషి

**మొదటి పేజీ తరువాయి...**


తెలిపారు. ఒక్కో మండల కార్యాలయ సముదాయానికి సుమారు రూ.16.30 కోట్ల చొప్పున నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. మండల స్థాయి కార్యాలయాలకు వచ్చే ప్రజలు, రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా ఆధునిక భవనాలను నిర్మించనున్నట్లు తెలిపారు. అధికారులు, సిబ్బందికి మెరుగైన పని వాతావరణంతో పాటు ప్రజలకు తాగునీరు, మరుగుదొడ్లు తదితర ప్రాథమిక సదుపాయాలు కల్పించనున్నట్లు చెప్పారు. విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. అందుకే రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతి నియోజకవర్గంలో సుమారు రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించడంతో పాటు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, పుస్తకాలు, యూనిఫారాలు తదితర సదుపాయాలు అందిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థుల కోసం కాస్మెటిక్ చార్జీలను 40 శాతం పెంచినట్లు తెలిపారు. చదువుతో పాటు విద్యార్థులకు ఉపాధి అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. స్వయం సహాయక మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసి స్వయం సమృద్ధి సాధించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందించడంతో పాటు ఆర్టీసీ బస్సుల నిర్వహణ, పెట్రోల్ బంకులు, సూపర్ మార్కెట్లు తదితర వ్యాపార కార్యకలాపాల్లో అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. కోటి మంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. మహిళా సంఘాలకు ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకుని పేద ప్రజలు సొంతింటి కలను సాకారం చేసుకోవడం ఆనందంగా ఉందని మంత్రి తెలిపారు. ప్రతి అర్హ కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పేద కుటుంబాలకు గృహ వసతి కల్పించడంతో పాటు విద్య, సంక్షేమం, ఉపాధి రంగాల్లో అవసరమైన సహకారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ఊకచెట్టివాగుపై బ్రిడ్జి నిర్మాణం కోసం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డితో కలిసి గతంలో కృషి చేసినట్లు తెలిపారు. ఈ బ్రిడ్జి నిర్మాణం విషయంలో గత ప్రభుత్వం కాలక్షేపం చేసిందని విమర్శించారు. గతంలో ఈ బ్రిడ్జి లేకపోవడం కారణంగా నలుగురు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తవడంతో వర్షా కాలంలో ప్రజలకు ఎదురయ్యే రాకపోకల ఇబ్బందులు తొలగిపోయాయని చెప్పారు. దేవరకద్ర నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు మంజూరయ్యాయని, అన్ని ప్రాంతాలకు మెరుగైన రహదారి సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తూ విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు.

# తాత్సారమెందుకు ?

**మొదటి పేజీ తరువాయి...**

అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. 2023 నవంబర్ 2న దరఖాస్తుదారుడు ఆర్టిఐ కింద సమాచారం కోరారు. అప్పట్లో ఇస్నాపూర్ గ్రామపంచాయతీకి సంబంధించిన రికార్డులు ఇప్పుడు పురపాలక సంఘం పరిధిలోకి వచ్చాయి. అయితే దాదాపు మూడేళ్ల తర్వాత.. 2026 ఆగస్టు 4న ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్ రావు సంగారెడ్డి జిల్లా పంచాయతీ అధికారికి లేఖ రాసి, అప్పటి పంచాయతీ కార్యదర్శిని పంపించాలని కోరినట్లు తెలుస్తోంది. ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతోంది.



**రికార్డులు ఎక్కడున్నాయో తెలియదా?**
**లేక రికార్డులు ఉన్నప్పటికీ వాటిని గుర్తించడంలో ఆలస్యమా?**
**లేదా ఆర్టిఐ సమాచారాన్ని అందించడంలో కాలయాపన జరుగుతోందా?**
**ప్రజలు తెలుసుకోవాల్సిన ప్రశ్నలు ఇవే.**
**లిహ్యాండోవర్ రిజిస్టర్ ఉన్నప్పుడు ఈ పరిస్థితి ఎందుకు?**

గ్రామపంచాయతీ నుంచి పురపాలక సంఘంలో విలీనం సమయంలో రికార్డులను సంబంధిత మున్సిపల్ అధికారులకు అప్పగించే ప్రక్రియ జరిగినట్లు సంబంధిత అధికారి వెల్లడించినట్లు సమాచారం. మండల పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో రికార్డులు పురపాలక సంఘానికి హ్యాండోవర్ చేసినప్పుడు హ్యాండోవర్ రిజిస్టర్‌లో సంబంధిత అధికారి సంతకం తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. అంతే కాదు.. ఈ ప్రక్రియ పారదర్శకంగా జరిగిందని సంబంధిత అధికారి తెలిపినట్లు సమాచారం. అయితే ఇప్పుడు అదే రికార్డులను గుర్తించేందుకు పాత పంచాయతీ కార్యదర్శి సహాయం అవసరమైందని కమిషనర్ డీపీఓను కోరడం పలు సందేహాలకు తావిస్తోంది. హ్యాండోవర్ రిజిస్టర్‌లో వివరాలు ఉంటే..

**అప్పగించిన రికార్డుల జాబితా ఉంటే..**
**స్వీకరించిన అధికారి సంతకం ఉంటే..**
**మరి మూడేళ్ల తర్వాత కూడా రికార్డుల కోసం పాత కార్యదర్శిని ఎందుకు వెతకాల్సి వచ్చింది?**
**ఇదే ఇప్పుడు ప్రజల ప్రశ్న.**
**సమాచారాన్ని ఇవ్వడంలో తెలివితేటలా.. లేక ప్రక్రియలో ఆలస్యమా?**
**ఆర్టిఐ ద్వారా సమాచారం కోరిన పౌరుడికి సమాచారం అందించడం అధికారుల బాధ్యత.**
**కానీ ఇక్కడ పరిస్థితి ఎలా ఉంది?**
**ముందుగా ఆర్టిఐ దరఖాస్తు..**
**తర్వాత పాత రికార్డుల అన్వేషణ..**
**ఆ తర్వాత రికార్డులు మున్సిపాలిటీ వద్ద ఉన్నాయనే విషయం..**
**ఇక ఇప్పుడు పాత పంచాయతీ కార్యదర్శిని పంపించాలంటూ డీపీఓకు లేఖ!**

ఈ పరిణామాలను చూస్తే.. సమాచారాన్ని అందించడంలో అవసరమైన చొరవ చూపుతున్నారా? లేక సమస్యను ఒక కార్యాలయం నుంచి మరో కార్యాలయానికి మళ్లిస్తూ కాలం గడుపుతున్నారా? అనే విమర్శలు వినిపిస్తున్నాయి. మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్ రావు తీసుకున్న ఈ చర్యలపై సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని పలువురు అంటున్నారు. ఎందుకంటే రికార్డులు మున్సిపాలిటీ వద్ద ఉన్నాయని చెబుతున్నప్పుడు.. వాటిని గుర్తించి సమాచారాన్ని అందించేందుకు మున్సిపల్ యంత్రాంగం స్వయంగా చర్యలు తీసుకోవడం సాధ్యమేనా? అనే అంశంపై అధికారులు స్పష్టత ఇవ్వాలి.

**మూడేళ్లకు కూడా ముగియని ఆర్టిఐ వ్యవహారం**

2023 నవంబర్‌లో దాఖలైన దరఖాస్తు.. 2026 ఆగస్టు వరకు రికార్డుల అన్వేషణ దశలోనే ఉంటే.. ఇది సాధారణ పరిపాలనా ప్రక్రియగా చూడాలా? లేక సమాచార హక్కు దరఖాస్తుపై స్పందనలో తీవ్ర ఆలస్యంగా చూడాలా? అన్నది అధికారులే చెప్పాలి. ఒక పౌరుడు ప్రభుత్వ కార్యాలయంలోని సమాచారాన్ని కోరితే.. ఆ సమాచారం ఏ ఫైల్లో ఉంది? ఏ రికార్డులో ఉంది? ఎక్కడ భద్రపరిచారు? అనే అంశాలను కార్యాలయ యంత్రాంగం గుర్తించాల్సిన బాధ్యత ఉంటుంది. పాత రికార్డులు మిశ్రమ స్థితిలో ఉన్నాయన్న కారణంతో వాటిని గుర్తించే ప్రక్రియ నిరవధికంగా కొనసాగకూడదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**కమిషనర్‌కు సూటి ప్రశ్నలు**

ఇస్నాపూర్ పురపాలక సంఘం కమిషనర్ వెంకట కిషన్ రావుకు ఇప్పుడు కొన్ని ప్రశ్నలు ముందుకు వస్తున్నాయి.

2023లో దాఖలైన ఆర్టిఐ దరఖాస్తుపై ఇప్పటివరకు తీసుకున్న చర్యలేమిటి?

గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీకి రికార్డులు హ్యాండోవర్ చేసినప్పుడు హ్యాండోవర్ రిజిస్టర్‌లో నమోదైన వివరాలను పరిశీలించారా?

లిరికార్డులను స్వీకరించిన అధికారి ఎవరు?లి

రికార్డులు మున్సిపాలిటీ రికార్డు గదిలో ఉన్నప్పుడు వాటిని గుర్తించేందుకు పాత పంచాయతీ కార్యదర్శి అవసరం ఎందుకు ఏర్పడింది? ఆర్టిఐ

దరఖాస్తుదారు కోరిన సమాచారాన్ని అందించడానికి ఇంకా ఎంత సమయం పడుతుంది? ఈ ప్రశ్నలకు మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్ రావు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉంది. ప్రజలకు సమాచారం అందించాల్సిందే...

ప్రభుత్వ కార్యాలయాల్లో రికార్డుల నిర్వహణ అనేది సాధారణ పరిపాలనా అంశం మాత్రమే కాదు.. ప్రజలకు అవసరమైన సమాచారాన్ని అందించడంలో కీలకమైన వ్యవస్థ. గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీకి రికార్డులు అప్పగించినట్లు అధికారిక ప్రక్రియ జరిగి ఉంటే.. ఆ రికార్డులను గుర్తించడం, క్రమబద్ధీకరించడం, అవసరమైన సమాచారాన్ని అందించడం సంబంధిత అధికారుల బాధ్యత. పాత కార్యదర్శిని పిలిపించడం ద్వారా రికార్డులు గుర్తించే ప్రక్రియ వేగవంతమవుతుందా? లేక మరోసారి కొత్త ఆలస్యానికి దారితీస్తుందా? అన్నది వేచి చూడాలి. మూడేళ్లుగా సమాచారం కోసం ఎదురుచూస్తున్న పౌరుడికి ఇకనైనా సమాధానం దొరుకుతుందా?

**హ్యాండోవర్ రిజిస్టర్‌లో ఉన్న వివరాలు వెలుగులోకి వస్తాయా?**

మున్సిపాలిటీ వద్ద ఉన్న పాత రికార్డులు ఎప్పుడు క్రమబద్ధీకరించబడతాయి?

ఆర్టిఐ దరఖాస్తుకు పూర్తి సమాచారం ఎప్పుడు అందుతుంది? ఇవి ఇప్పుడు ఇస్నాపూర్ ప్రజల ముందున్న ప్రశ్నలు. సమాచార హక్కు అనేది అధికారుల అనుగ్రహం కాదు.. చట్టం కల్పించిన పౌర హక్కు. అందువల్ల రికార్డులు ఎక్కడున్నాయనే అన్వేషణ కంటే.. రికార్డులను గుర్తించి, చట్టబద్ధంగా సమాచారాన్ని అందించే చర్యలపై మున్సిపల్ యంత్రాంగం దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్ రావు డీపీఓకు రాసిన లేఖతో ఇప్పుడు ఈ వ్యవహారం మరోసారి చర్చకు వచ్చింది. “రికార్డులు ఉన్నాయి.. హ్యాండోవర్ జరిగింది.. సంతకాలు ఉన్నాయి.. అయినా సమాచారం కోసం మూడేళ్ల నిరీక్షణ ఎందుకు?”

ఈ ప్రశ్నకు సంబంధిత అధికారులు ఇచ్చే సమాధానమే ఈ వ్యవహారంలో అసలు స్పష్టతను తీసుకురానుంది.

# దేవరకద్రకు మహర్దశ

**రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**దేవరకద్ర, అక్షిత న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యంతో అభివృద్ధి పనులు చేపడుతోందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.

దేవరకద్ర మండలం మీనుగోనిపల్లి గ్రామంలో రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో రూ.134.98 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న రోడ్డు అభివృద్ధి పనులకు, కౌకుంట్ల మండలం ముచ్చింతల గ్రామంలో రూ.40 కోట్లతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి పనులకు రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం కురుమూర్తి ఘాట్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేవరకద్ర



నియోజకవర్గంలో రహదారులు, ప్రభుత్వ కార్యాలయాలు, వైద్య, విద్యా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు.

**రూ.48 కోట్లతో మూడు మండల సమీకృత కార్యాలయ సముదాయాలు**

కౌకుంట్ల, మూసాపేట, మదనాపూర్ మండలాల్లో ఒక్కో మండల సమీకృత కార్యాలయ సముదాయాన్ని రూ.16 కోట్ల చొప్పున మొత్తం రూ.48 కోట్లతో నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక



# విద్య, వైద్యం ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలి

### ఉపాధ్యాయులు తల్లిదండ్రుల తర్వాత మరో తల్లిదండ్రుల వంటివారు

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** విద్య, వైద్యం ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా ప్రభుత్వాలు ప్రాధాన్యత ఇస్తున్నదని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండలోని శ్రీహర్ష కన్వెన్షన్‌లో తెలంగాణ ఆల్ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఎమ్మెల్యే న ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.





ప్రైవేట్ ఉపాధ్యాయులు తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఒక సంఘంగా ఏర్పడి ముందుకు సాగాలని ఎమ్మెల్యే సూచించారు. కలిసికట్టుగా పోరాడితే సాధించలేనిది ఏమీ లేదన్నారు. విద్యా రంగంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, తల్లిదండ్రుల తర్వాత విద్యార్థులకు మార్గనిర్దేశం చేసే వారు ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు. ఉపాధ్యాయ వృత్తి కేవలం ఉద్యోగం కాదని, సమాజానికి విద్యను అందించే బాధ్యతతో కూడుకున్న సేవ అని అన్నారు.

విద్య, వైద్యం అత్యంత కీలకమైన అంశాలని, రాష్ట్ర ప్రభుత్వం ఈ రెండు రంగాలకు ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఆరోగ్య భద్రత కోసం ప్రైవేట్ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డుల అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి చర్చిస్తానని చెప్పారు.. పట్టణ ప్రాంతాల్లో స్థలాలు లేని వారికి ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించి అందించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలించాలని కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేసి, భవిష్యత్తులో మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.

## రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు అక్షర హైస్కూల్ విద్యార్థుల ఎంపిక....!

### రాష్ట్ర స్థాయి పోటీలకు నలుగురు విద్యార్థుల ఎంపిక...!

**ఆర్మూర్, అక్షిత బ్యూరో:** నందిపేట్‌లోని అక్షర హైస్కూల్ విద్యార్థులు క్రీడా రంగంలో తమ ప్రతిభను చాటుకున్నారు. నిజామాబాద్ జిల్లా స్థాయిలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ అండర్-14 రెజ్లింగ్ (కుస్తీ) పోటీల్లో అక్షర హైస్కూల్‌కు చెందిన నలుగురు విద్యార్థులు సత్తా చాటి పతకాలు సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

8వ తరగతికి చెందిన ఎం.డి. అష్వాక్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించగా, అదే తరగతికి చెందిన శ్రావణి, ఎస్. ఆరాధ్య రజత పతకాలు సాధించారు. 9వ తరగతికి చెందిన పి. హర్షిత కూడా రజత పతకం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించింది.









విద్యార్థుల విజయంతో పాఠశాలలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా. శ్రీకాంత్ రామావత్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం అభినందనీయమన్నారు. జిల్లా స్థాయిలో పతకాలు సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ఇదే స్ఫూర్తితో రాణించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులకు చైర్మన్, ఉపాధ్యాయ బృందం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో గణపతికి కుంకుమార్చన

**నర్సాపూర్, అక్షిత న్యూస్:** రెడ్డిపల్లి గ్రామంలోని శ్రీ గణపతి స్వామివారి సన్నిధిలో ఆదివారం మహిళలతో కలిసి కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఎస్‌వీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీమతి పద్మావతి అశోక్ గౌడ్ మహిళలతో కలిసి కుంకుమార్చనలో పాల్గొన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను పరిరక్షిస్తూ వాటిని భావితరాలకు



అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆమె పేర్కొన్నారు. మహిళలు ఐక్యంగా ముందుకు సాగుతూ ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆమె సూచించారు. కుంకుమార్చన అనంతరం గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి, సమృద్ధి కలగాలని మహిళలు గణపతి స్వామివారిని ప్రార్థించారు. మహిళల భక్తి, ఐక్యత, సంప్రదాయాలను ప్రతిబింబించేలా కార్యక్రమం భక్తిమయ వాతావరణంలో కొనసాగింది. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మహిళలకు, సర్పంచ్ పద్మావతి అశోక్ గౌడ్‌కు, సహకరించిన గ్రామ పెద్దలకు, యువతకు, నిర్వాహకులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## కాజీపేట్‌లో వినాయక మండపాలను సందర్శించిన గ్రేటర్ వరంగల్ తాజా మాజీ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్



**కాజిపేట్, అక్షిత ప్రతినిధి:** వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హనుమకొండ జిల్లాలోని 62 డివిజన్ సోమిడీలో తెలంగాణ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని గ్రేటర్ వరంగల్ తాజా మాజీ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మండపాల్లో కొలువుదీరిన గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు, భక్తులతో మాట్లాడి ఉత్సవాల నిర్వహణ వివరాలను తెలుసుకున్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని గణనాథుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ బాధ్యులు అభినవ్ భాస్కర్ ను ఘనంగా సన్మానించారు. ఈ వేడుకల్లో అసోసియేషన్ బాధ్యులు సంతోష్, తిరుపతి, సునీల్, రాజు, తేజ పటేల్, సతీష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ శాస్త్రంలో కెజియా ఎలిజబెత్ కు పీహెచ్.డీ.

**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, పర్యావరణ శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని ఎం. కెజియా ఎలిజబెత్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'హరిత పద్ధతిలో సంశ్లేషించిన మెటల్ సల్ఫైడ్ నానోపార్టికల్స్, వ్యవసాయం, మురుగునీటి శుద్ధి, సూక్ష్మజీవనాశక చర్యలో



వాటి అనువర్తనాల'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ జీవ (పర్యావరణ) శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రంధి ఉమాదేవి ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఎలిజబెత్ చేసిన డాక్టరల్ పరిశోధన, మొక్కల ఆధారిత పదార్థాలను ఉపయోగించి మెగ్నీషియం సల్ఫైడ్ ఫెర్రస్ సల్ఫైడ్... నానోపార్టికల్ప్ యొక్క పర్యావరణ అనుకూల సంశ్లేషణను అన్వేషించిందని తెలియజేశారు. ఈ సంశ్లేషణ చేసిన నానోపార్టికల్స్ విత్తన అంకురోత్పత్తిని పెంచడంలో, రోడమైన్ బి డైని విచ్ఛిన్నం చేయడంలో, సూక్ష్మజీవనాశక వ్యాధికారకాలను ఎదుర్కోవడంలో ఆశాజనకమైన సామర్థ్యాన్ని ప్రదర్శించా యన్నారు. వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరచడానికి, రంగులతో కలుషితమైన మురుగునీటిని శుద్ధి చేయడానికి, సూక్ష్మజీవుల సవాళ్లను పరిష్కరించడానికి పర్యావరణ అనుకూల పద్ధతిలో సంశ్లేషణ చేసిన నానోకణాలు సుస్థిర పరిష్కారాలుగా ఉపయోగపడతాయని, తద్వారా హరిత నానోటెక్నాలజీ పురోగతికి దోహదపడతాయని ఈ అధ్యయనం నిరూపించిందని వివరించారు. డాక్టర్ ఎలిజబెత్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్‌ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు ఈ పరిశోధనలో ఆమె చేసి గణనీయమైన కృషిని అభినందించినట్టు తెలిపారు. డాక్టరేట్ పరిశోధన అంతటా అంకితభావంతో మార్గనిర్దేశనం చేయడంతో పాటు సలహాలు అందించినందుకు డాక్టర్ ఉమాదేవిని కూడా ప్రశంసించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బోథ్ మండల పీఆర్టీయూ ఏకగ్రీవ ఎన్నిక




**ఇచ్చోడ అక్షిత న్యూస్:** అదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పీఆర్టీయూ ఎన్నికలను ఆదివారం బోథ్ మండల కేంద్రంలో ఎన్నుకు న్నారు. స్తానిక ఎంఈవో మహ మూద్ హుస్సేన్ ఎన్నికల అధి కారిగా వ్యవహరించారు. గతంలో మాదిరిగానే ఈసారి కూడా నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. అధ్యక్షులుగా ఆర్టీవీ ప్రసాద్ ప్రధాన కార్యదర్శిగా సంగు స్వామి ఎన్నికయ్యారు. అసోసియేట్ అధ్యక్షులుగా ముంతాజ్ ఖాన్, ఉపాధ్యక్షులుగా పి. రజిత, కార్యదర్శులుగా శుభగున్, రవిరాజ్ సలహా సభ్యులు గా సంధ్యారాణి, షర్ఫోద్దీన్, రంజిత్, నవత, హేమ లత, సంగీత ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## అన్నదాతలు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**ఏఈవో హరీష్**



**ఇచ్చోడ అక్షిత న్యూస్:** రైతన్నలు కచ్చితంగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సిరికొండ మండలం వాయి పేట గ్రామ వ్యవసాయ విస్తరణ అధి కారి హరీష్ అన్నారు. గ్రామంలో ఆదివారం రైతు లతో సమావేశం నిర్వహించి ఫార్మర్ రిజిస్ట్రేషన్ పై అవ గాహన కల్పించారు. యూరియా తదితర ఎరువులను ఆన్ లైన్ లో బుక్ చేసుకోవడానికి ఫార్మర్ రిజిస్ట్రేష న్ తప్పనిసరి అని పేర్కొన్నారు. ఫార్మర్ రిజిస్ట్రే షన్ కలిగి ఉంటేనే రైతులకు యూరియా, ఇతర ఎరువు లు అందుతాయని తెలి పారు. ముందస్తుగా రిజిస్ట్రే షన్ చేసుకుంటే ఎరువుల కేటా యింపు సులువు అవు తుందనీ ఆయన అన్నారు. కొరత, ఇబ్బం దులు లేకుం డా ప్రతి రైతు వెంటనే రిజి స్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో రైతులు పాల్గొ న్నారు.

## భక్తిశ్రద్ధలతో గణపతికి కుంకుమార్చన



**నర్సాపూర్, అక్షిత న్యూస్:** రెడ్డిపల్లి గ్రామంలోని శ్రీ గణపతి స్వామివారి సన్నిధిలో ఆదివారం మహిళలతో కలిసి కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఎస్‌వీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీమతి పద్మావతి అశోక్ గౌడ్ మహిళలతో కలిసి కుంకుమార్చనలో పాల్గొన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను పరిరక్షిస్తూ వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆమె పేర్కొన్నారు. మహిళలు ఐక్యంగా ముందుకు సాగుతూ ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆమె సూచించారు. కుంకుమార్చన అనంతరం గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి, సమృద్ధి కలగాలని మహిళలు గణపతి స్వామివారిని ప్రార్థించారు. మహిళల భక్తి, ఐక్యత, సంప్రదాయాలను ప్రతిబింబించేలా కార్యక్రమం భక్తిమయ వాతావరణంలో కొనసాగింది. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మహిళలకు, సర్పంచ్ పద్మావతి అశోక్ గౌడ్‌కు, సహకరించిన గ్రామ పెద్దలకు, యువతకు, నిర్వాహకులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# కనకాపూర్‌లో కన్నులపండువగా వినాయక ఉత్సవాలు...

**వాడవాడలా కొలువుదీరిన గణనాథులు**

**మండపాల వద్ద ప్రత్యేక పూజలు.. అన్నదానాలు**

**లోకేశ్వరం, సెప్టెంబర్ 20 అక్షిత న్యూస్ :** నిర్మల్ జిల్లా విఘ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలతో లోకేశ్వరం మండలంలోని కనకాపూర్ గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామ యువజన సంఘాలు ముందుకు వచ్చి వాడవాడనా ప్రత్యేక మండపాలను ఏర్పాటు చేశాయి. అందంగా ముస్తాబు చేసిన మండపాల్లో విభిన్న రూపాల్లో కొలువుదీరిన గణనాథులతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.






**భక్తిశ్రద్ధలతో పూజలు..**

తొలిరోజు వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో గణనాథులను ప్రతిష్టించారు. నవరాత్రుల సాక్షిగా మండపాల్లో ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అర్చనలు ఘనంగా జరుగుతున్నాయి. పాండురంగ యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహించి భక్తులను మంత్రముగ్ధులను చేస్తున్నారు.

**సేవా దృక్పథంతో అన్నదానాలు..**

ఉత్సవాల సందర్భంగా కేవలం పూజలకే పరిమితం కాకుండా గ్రామ యువకులు సేవా కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నారు. పలు గణేష్ మండపాల వద్ద భక్తుల కోసం ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. గ్రామస్థులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి తరలివస్తున్న భక్తులు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రసాదం స్వీకరిస్తున్నారు.

**నిమజ్జనానికి సర్వం సిద్ధం..**

నవరాత్రుల చివరి రోజు గణపయ్యకు ఎంతో ఇష్టమైన ఉండ్రాళ్ల పాయసం, ప్రత్యేక నైవేద్యాలను సమర్పించి కన్నులపండువగా పూజలు నిర్వహించేందుకు యువజన సంఘాల సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గణేష్ మండపాలు భక్తుల రాకతో సందడిగా మారడంతో కనకాపూర్‌లో ప్రతి ఇంటా పండుగ సందడి కనిపిస్తోంది. ఈ వేడుకల్లో గ్రామ యువకులు, పెద్దలు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణపతి ఆశీస్సులు అందుకుంటున్నారు...

## గణేష్ నిమజ్జనం సందర్భంగా డి జె సౌండ్ సిస్టమ్‌కు అనుమతి లేదు

**జిల్లా ఎస్పీ డి.జానకి**



**మహబూబ్ నగర్,అక్షిత న్యూస్:** గణేష్ నిమజ్జనం సందర్భంగా ప్రజల శాంతి భద్రతలు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడడం, శబ్ద కాలుష్యాన్ని నియంత్రించడం లక్ష్యంగా మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖ పలు ముందస్తు చర్యలు చేపడుతోంది.

శబ్ద కాలుష్య నియంత్రణకు సంబంధించి గౌరవ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పులు, ఆదేశాలు మరియు అమలులో ఉన్న చట్టపరమైన నిబంధనల మేరకు మహబూబ్ నగర్ జిల్లా పరిధిలో గణేష్ నిమజ్జనం ఊరేగింపుల్లో డి జె వినియోగానికి ఎటువంటి అనుమతి ఇవ్వబడదు. సుప్రీంకోర్టు కూడా ఇతరులకు తీవ్ర శబ్ద కాలుష్యం కలిగించడం అనుమతించరాదని స్పష్టం చేసింది.

ఈ నేపథ్యంలో గణేష్ ఉత్సవాల నిర్వాహకులు, ఊజీ ఆపరేటర్లు పోలీసుల సూచనలు మరియు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి. అనుమతి లేకుండా ఊజీ వినియోగించడం, అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బంది కలిగించడం లేదా పోలీసుల ఆదేశాలను ఉల్లంఘించడం జరిగితే సంబంధిత నిర్వాహకులు మరియు ఆపరేటర్లపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయి.

అందువల్ల వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో, ఆనందంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా పోలీసు శాఖ సూచిస్తోంది.

మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలు, గణేష్ ఉత్సవాల నిర్వాహకులు పోలీసు శాఖకు సహకరించి, నిబంధనలను పాటించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా మరియు విజయవంతంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ జగదీష్ మృతి పట్ల టీజేఏ సంతాపం

**జగదీష్ మృతి వైద్య రంగానికి తీరని లోటు : జి. నాగస్వామి**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ప్రముఖ న్యూరో సర్జన్ ఖమ్మంలోని మమత హాస్పిటల్‌లో వైద్య సేవలందిస్తున్న డాక్టర్ కాసకుర్తి జగదీష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ (టీజేఏ) ఖమ్మం జిల్లా కమిటీ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది.

సూర్యాపేట జిల్లా పిల్లలమర్రి సమీపంలోని ఖమ్మం--హైదరాబాద్ జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో డాక్టర్ జగదీష్ ప్రయాణిస్తున్న కారు డివైడర్‌ను ఢీకొనడంతో మంటలు చెలరేగి ఆయన మృతి చెందినాడు. డాక్టర్ జగదీష్ ఆకస్మిక మృతి వైద్య రంగానికి ఆయనను అభిమానించే రోగులకు సహచర వైద్యులకు కుటుంబ సభ్యులు బంధుమిత్రులకు తీరని లోటని టీజేఏ ఖమ్మం జిల్లా అధ్యక్షులు జి. నాగస్వామి పేర్కొన్నారు.

ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ ఎంతోమంది ప్రాణాలను కాపాడిన ఒక ప్రముఖ వైద్యుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. డాక్టర్ జగదీష్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు.

ఈ సందర్భంగా డాక్టర్ జగదీష్ కుటుంబ సభ్యులకు తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ ఖమ్మం జిల్లా కమిటీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో టీజేఏ జిల్లా గౌరవ అధ్యక్షులు కే మణికుమార్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ భుక్యా ఉపేందర్ ప్రధాన కార్యదర్శి మత్తి రామకృష్ణ టీజేఏ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ సయ్యద్ ఖాసిం ఉపాధ్యక్షులు గద్దల సుబ్బారావు కోశాధికారి సతీష్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎండి రషీద్ కార్యదర్శి ఎం చిన్ని జిల్లా నాయకులు వాసం రాజేంద్రప్రసాద్ నల్లమోతు శ్రీనివాసరావు పవన్ కుమార్ గంజికుంట్ల వెంకన్న న్యూస్ 6 పాషా గంజి బ్రహ్మం తదితరులు ఉన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# రామన్నపేట-పల్లెపహాడ్ రోడ్డును వెంటనే మరమ్మతులు చేయాలి

**ప్రమాదకరంగా మారిన గుంతలపై ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే స్పందించాలి**

**దుబ్బాకలో రోడ్డుపై నీటి గుంతల్లో కూర్చొని సిపిఎం సర్పంచుల వినూత్న నిరసన**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** రామన్నపేట నుంచి పల్లెపహాడ్ వరకు ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసమై, అడుగడుగునా భారీ గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారినా ప్రభుత్వం, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో దుబ్బాక, మునిపంపుల గ్రామాల సర్పంచులు వినూత్న నిరసన చేపట్టారు. దుబ్బాక గ్రామంలో రోడ్డుపై ఏర్పడిన నీటి గుంతల్లో కూర్చొని ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య మాట్లాడుతూ రామన్నపేట--పల్లెపహాడ్ రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరిందన్నారు. రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి,వర్షాలు కురిసినప్పుడు వాటిలో నీరు నిలవడంతో గుంతలు కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు,




ఆటోలు, విద్యార్థులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రతిరోజూ ఈ రహదారి మీదుగా అనేక గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారని, రహదారి దుస్థితి కారణంగా ప్రయాణ సమయం పెరగడంతో పాటు వాహనాలు దెబ్బతింటున్నాయని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు వెళ్లే రోగులు,విద్యార్థులు, ఉద్యోగులు,రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రోడ్డంతా ధ్వంసమై ప్రజల ప్రయాణాలు నరకప్రాయంగా మారుతున్నా, కనీసం తాత్కాలికంగా గుంతలను పూడ్చేందుకు తట్టెడు మట్టి కూడా పోయలేని స్థితిలో ఆర్‌డబి అధికారులు వ్యవహరించడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడే వరకు అధికారులు స్పందించకపోవడం సరికాదన్నారు. ప్రజా పాలన అంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు ఎదుర్కొంటున్న ఇంత తీవ్రమైన సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటికైనా కళ్లు తెరిచి రహదారి సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని కోరారు. మునిపంపుల సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం, దుబ్బాక సర్పంచ్ గట్టు నర్సింహ మాట్లాడుతూ రామన్నపేట--పల్లెపహాడ్ రహదారి దుస్థితిపై సంబంధిత అధికారులకు పలుమార్లు సమస్యను తెలియజేసినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపలేదన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే విధంగా రహదారిని నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ముందుగా ప్రమాదాలను నివారించేందుకు రోడ్డుపై ఉన్న అన్ని గుంతలను తక్షణమే పూడ్చాలని, అనంతరం పూర్తిస్థాయి మరమ్మతులు చేపట్టి నాణ్యమైన రహదారిని నిర్మించాలని డిమాండ్ చేశారు. రహదారి మరమ్మతుల విషయంలో అధికారులు కాలయాపన చేయకుండా అత్యవసర చర్యల కోసం ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని కోరారు. ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించి రోడ్డు సమస్యను పరిష్కరించకపోతే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని సీపీఎం సర్పంచులు హెచ్చరించారు. ప్రజల భద్రతకు సంబంధించిన ఈ సమస్యను ప్రభుత్వం ఇకనైనా అత్యంత ప్రాధాన్యతతో తీసుకొని తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి నగేష్, జంపాల అండాలు, మండల కమిటి సభ్యులు తొలుపునూరి శ్రీనివాస్, మేడి గణేష్, పల్లివాడ ఉప సర్పంచ్ పావిరాల మత్స్యగిరి, శాఖ కార్యదర్శి తాళ్లపల్లి జితేందర్,నాయకులు తొలుపునూరి చంద్రశేఖర్,పుట్టల ఉదయ్ కుమార్,గంటెపాక శివ కుమార్, దండిగ నర్సింహ,ఉంద్రాతి నర్సింహ, జోగుల శ్రీనివాస్,గాదె పరమేష్, మేడి భాషయ్య, వేముల మల్లేశం,కంబాలపల్లి శ్రీశైలం కార్యకర్తలు,దుబ్బాక గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పరెడ్డి గూడెంలో నేత్రపర్వంగా గణపతి పూజా కార్యక్రమాలు



**గరిడేపల్లి అక్షిత ప్రతినిధి:** పరెడ్డి గూడెంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో అంబటి బాల్ రెడ్డి - సావిత్రమ్మ దంపతులు, లక్కమల్ల రాములు - సైదమ్మ దంపతులు మరియు ఉపేందర్ హాజరై విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ధూపదీప నైవేద్యాలు సమర్పించి, గ్రామాభివృద్ధి, ప్రజలందరి క్షేమం కోరుతూ ప్రార్థనలు చేశారు.

ఈ పూజా మహోత్సవంలో ఫ్రెండ్స్ యూత్ కమిటీ ప్రతినిధులు అనంతు వీరబాబు, నర్సింగ్ బాలకృష్ణ, అనంతు సాయి, నర్సింగ్ విజయ్ కృష్ణలతో పాటు అనంతు వీరబాబు కుటుంబ సభ్యులు, పిల్లలు, మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఉత్సవాల నిర్వహణలో యూత్ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. పూజ అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేపట్టారు.

## డివైఎఫ్ఐ భద్రాచలం పట్టణ నూతన కమిటీ ఎన్నిక.....




**భద్రాచలం,అక్షిత న్యూస్ :** భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ భద్రాచలం పట్టణ నూతన కమిటీ 21 మందితో ఏకగ్రీవంగా ఎన్నికయింది. స్థానిక చాంబర్ ఆఫ్ కామర్స్ బిల్డింగ్ ఆవరణలో నిర్వహించిన పట్టణ తొమ్మిదవ మహాసభలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోగా భద్రాచలం పట్టణ డివైఎఫ్ఐ అధ్యక్షురాలిగా బిన్నీస్వరూప ప్రధాన కార్యదర్శిగా సంద్ర భూపేంద్ర కోశాధికారిగా వాగ్దాని మురళీకృష్ణ లను ఏకగ్రీవంగా మహాసభ ఎన్నుకుంది. వీటితో పాటు సహాయ కార్యదర్శిగా ఆర్ అర్చన ఉపాధ్యక్షురాలుగా గౌతమి మరో సహాయ కార్యదర్శిగా సాయికిరణ్ లతోపాటు 21 మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన పట్టణ కార్యదర్శి సంద్ర భూపేంద్ర మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమంలో సుదీర్ఘకాలం పనిచేసిన అనంతరం యువజన ఉద్యమంలో బాధ్యతలను చేపట్టడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు. యువతీ యువకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న యువజన వ్యతిరేక విధానాలను ఎండగట్టు యువతి యువకులను సమీకరించి ఉద్యమాలు నిర్మిస్తామని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ఇటీవల ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగిన జెన్ జి పోరాటం ఎంతో స్ఫూర్తిదాయకమని ఆ స్ఫూర్తితో యువకులు ఉద్యమంలోకి రావాలని పిలుపునిచ్చారు. 1980 నవంబర్ మూడున పంజాబీ రాష్ట్రంలోని లుధియానాలో ఆవిర్భవించిన డివైఎఫ్ఐ ఇప్పుడు దేశంలోనే అతిపెద్ద యువజన సంఘం అవతరించిందని ప్రపంచంలోనే రెండో స్థానంలో నిలిచిందని భూపేంద్ర గుర్తు చేశారు. యువకుల ఆశలు ఆశయాలను నిలబెట్టే విధంగా నూతన కమిటీ పని చేస్తుందని స్వరూప మురళీకృష్ణలు స్పష్టం చేశారు.

# రుక్మాపూర్ వక్ఫ్ బాధితులకు హిందూ సమాజం అండగా నిలవాలి

**బాధితుల భూములను ప్రభుత్వం వక్ఫ్ పరిధినుండి తొలగించాలి**

**బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**

**కరీంనగర్ అక్షిత బ్యూరో:** రుక్మాపూర్‌లో నివాస గృహాలపై అక్రమ వక్ఫ్ నమోదును తక్షణమే తొలగించాలి: బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి రుక్మాపూర్

చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 18 పరిధిలోని 4 ఎకరాల నివాస స్థలాలు, గృహాలను ఎలాంటి ఆధారాలు లేకుండా వక్ఫ్ బోర్డు ఖాతాలో నమోదు చేయడం దుర్మార్గమని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాగంపేట మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి తీవ్రంగా మండిపడ్డారు.

మండల బీజేపీ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకుల బృందం రుక్మాపూర్ గ్రామాన్ని సందర్శించి, వక్ఫ్ నమోదు వల్ల తీవ్ర



ఆందోళనలో ఉన్న బాధితులను పరామర్శించి వారితో మాట్లాడారు.

ఈ సందర్భంగా సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ --- సుమారు 60 ఏళ్ల క్రితం గ్రామానికి చెందిన అన్నంరాజు కుటుంబీకుల వద్ద దళిత, బహుజన వర్గాలకు చెందిన దాదాపు 40 మంది గ్రామస్తులు సర్వే నెంబర్ 18లోని 4 ఎకరాల భూమిని రిజిస్టర్డ్ సేల్ డీడ్ల ద్వారా కొనుగోలు చేశారని గుర్తుచేశారు. గ్రామ పంచాయతీ అనుమతులు తీసుకుని, విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించుకుని అక్కడే నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. వీరిలో పలువురు వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా ఇళ్లు కూడా పొందారని పేర్కొన్నారు.

ఖాస్రా పహాణీ నుంచి ధరణి పోర్టల్ అమల్లోకి వచ్చేంతవరకు రికార్డుల్లోని పట్టా, కబ్జా కాలమ్‌లలో పట్టా దారుల పేర్లే స్పష్టంగా నమోదై ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. అలాంటి భూమిని 2020లో రెవెన్యూ అధికారులు ఏ ఆధారాలతో అకస్మాత్తుగా వక్ఫ్ బోర్డు ఖాతాలో చేర్చారో సమాధానం చెప్పాలని నిలదీశారు.

ఎలాంటి చట్టబద్ధమైన పత్రాలు లేని సర్వే నెంబర్ 18ని తక్షణమే వక్ఫ్ బోర్డు రికార్డుల నుంచి తొలగించి, తిరిగి బాధితుల పేర్లపైనే హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు బీజేపీ అండగా ఉంటుందని, చొప్పదండి మండల హిందూ సమాజం కూడా బాధితులకు పూర్తి మద్దతుగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గాండ్ల సతీష్, కొలిమికుంట మాజీ ఎంపీటీసీ తోట కోటేశ్, ఎడ్ల సురేష్, దొంతీసారపు సంపత్, పెద్ది వీరేశం, ఓర్గల తిరుపతి బాధితులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## టీచర్స్ కాలనీలో ఘనంగా మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



**కోదాడ, సెప్టెంబర్ 20 (అక్షిత న్యూస్):** టీచర్స్ కాలనీలో ఆదివారం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాలనీ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా భక్తులకు నిర్వాహకులు అన్న ప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ దేవుడి ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్న ప్రసాద వితరణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పదిమంది రైతుల మోటార్ కేబుల్స్ చోరీ



**చిలుకూరు, సెప్టెంబర్ 20 (అక్షిత న్యూస్):** మండల పరిధిలోని నారాయణపురంలో విద్యుత్ మోటార్ల కేబుల్స్‌ను గుర్తుతెలియని దుండగులు కత్తిరించి ఎత్తుకెళ్లిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటనలో సుమారు పది మంది రైతులకు చెందిన మోటార్ దగ్గర నుండి స్టార్టర్ దగ్గరకు వెళ్లే కేబుల్స్ చోరీకి గురైనట్లు రైతులు తెలిపారు. ఉదయం పొలాలకు వెళ్లి చూడగా కేబుల్స్ కనిపించకపోవడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. కేబుల్స్ చోరీతో మోటార్లు పనిచేయక పంటలకు నీరందించే పరిస్థితి లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేసి దుండగులను పట్టుకోవాలని రైతులు కోరుతున్నారు. ఇటీవలి కాలంలో తెలంగాణలో వ్యవసాయ మోటార్ కేబుల్స్ చోరీ ఘటనలు నమోదైనట్లు వార్తలు వచ్చాయి.

## అశోక్ నగర్‌లో ఘనంగా అన్నదానం...!

### ఇండియన్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం...



**ఆర్మూర్, అక్షితబ్యూరో:** ఆర్మూర్ పట్టణంలోని అశోక్ నగర్‌లో ఇండియన్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. అన్నదానం మహాదానం అనే భావనతో సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. సమాజంలో సేవా భావాన్ని పెంపొందించడంతో పాటు అవసరమైన వారికి తమవంతు సహాయాన్ని అందించాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలను చేపడుతున్నామని పేర్కొన్నారు. ఇండియన్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే విధంగా పలు సామాజిక, సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

అన్నదాన కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన దాతలు, యువత, స్థానిక ప్రజలు, క్లబ్ సభ్యులకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఒక్కటే ఊరు.. ఓకే గణపతి!



### అబ్దుల్లాపూర్‌లో 40 ఏళ్లుగా కొనసాగుతున్న మతసామరస్యం...

### భజనలో ముస్లిం సోదరుడు షేక్ హైమద్, 11 రోజులూ ఇళ్లలో వంట బంద్...

### అందరికీ ఒకేచోట మహా ప్రసాదం..మూడేళ్ల ముందే అన్నదానం బుకింగ్

**లోకేశ్వరం, సెప్టెంబర్ 19 అక్షిత న్యూస్ :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం ఒకే గణపతి.. ఒకే కుటుంబంలా గ్రామం.. ఇదీ అబ్దుల్లాపూర్ ప్రత్యేకత. లోకేశ్వరం ఈ అబ్దుల్లాపూర్‌లో కుల మతాలకు అతీతంగా 40 ఏళ్లుగా కొనసాగుతున్న గణేష్ ఉత్సవాలు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయి. గ్రామమంతా కలిసి ఒకే గణపతిని ప్రతిష్ఠించి ఉత్సవాలు నిర్వహించడం ఇక్కడి ప్రత్యేకత.

**భజనలో ముస్లిం సోదరుడు**

'మోక్ష కర్ర గణపతి' వద్ద శనివారం నిర్వహించిన భజనలో సమీప చాక్‌పెల్లికి చెందిన ముస్లిం సోదరుడు షేక్ హైమద్ పాల్గొని భజన చేయడం విశేషంగా నిలిచింది. హిందూ, ముస్లిం సోదరుల మధ్య ఉన్న స్నేహబంధానికి ఈ దృశ్యం అద్దం పట్టింది. స్థానిక ముస్లిం కుటుంబాలు సైతం ఉత్సవాల్లో పాల్గొని ప్రసాదాలు స్వీకరిస్తుంటాయి.

**11 రోజులూ ఇంట్లో పొయ్యి వెలగదు!**

అబ్దుల్లాపూర్‌లో గణేష్ నవరాత్రులు అంటే సామూహిక వేడుక. 11 రోజులపాటు గ్రామస్థులు ఇళ్లలో వంట చేసుకోరు. గణపతి మండపంలో తయారు చేసే మహా ప్రసాదాన్నే ఉదయం, సాయంత్రం అందరూ కలిసి భోజనంగా స్వీకరిస్తారు. కులమత భేదాలు లేకుండా ఒకేచోట భోజనం చేయడం గ్రామ ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తోంది.

**మూడేళ్ల ముందే అన్నదానం బుకింగ్**

గణపతి వద్ద అన్నదానం చేయాలని భక్తులు ఎంతో ఆసక్తి చూపుతున్నారు. అన్నదానం సేవకు మూడేళ్ల ముందుగానే బుకింగ్‌లు పూర్తవుతున్నాయి. భక్తుల్లో ఈ సేవకు ఉన్న ఆదరణకు ఇది నిదర్శనంగా నిలుస్తోంది.

**మద్య మాంసానికి దూరం**

ఉత్సవాల 11 రోజులూ గ్రామస్థులు మద్య, మాంసాహారానికి పూర్తిగా దూరంగా ఉంటారు. భక్తిశ్రద్ధలు, సామూహిక భోజనం, మతసామరస్యం, పరస్పర సహకారంతో అబ్దుల్లాపూర్ గణేష్ ఉత్సవాలు ప్రత్యేకతను చాటుతున్నాయి...

### గణపతి హోమంలో పాల్గొన్న

# రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు....

**పెద్దపల్లి, అక్షిత ప్రతినిధి:** మంథని మున్సిపల్ రావుల చెరువుకట్టలోని హనుమాన్ దేవాలయం లో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద గణపతి హోమంలో పాల్గొన్న రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ మా నియోజకవర్గ ప్రజలందరీకి, పెద్దపల్లి భూపాలపల్లి జిల్లా వాసులందరికీ రాష్ట్ర ప్రజలందరీకి వినాయకుని శుభాకాంక్షలు తెలియజేస్స ప్రజలందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని వారు కోరిన కోరికలు విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వారు అనుకున్న పనులన్నీ సజావుగా జరిగేలా ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలని అందరూ బాగుండాలి అందులో మేముండాలి అని కోరుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ప్రజా సంకల్పంతో ముందుకెళ్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం మన ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ముందుకు నడిపిస్తున్నాం అని ఈరోజు సంక్షేమంతో పాటు అభివృద్ధిని ఈ ప్రయత్న భాగంలోనే మొన్న ఈ



మధ్య ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, సింగరేణి ప్రాంతంలో ఉన్నటువంటి చాలా సంవత్సరాలుగా సింగరేణి ప్రాంతంలో స్థిర నివాసం ఏర్పరచుకున్న వారందరికీ పట్టాలను ఆ రోజు కాంగ్రెస్ పార్టీ హయాంలో రాజశేఖర్ రెడ్డి చాలామందికి రేగులరైజేషన్ చేయడం జరిగింది. ఈ ప్రాంతానికి సంబంధించి ప్రత్యేకంగా మా ప్రాంతం గోదావరిఖని మంచిర్యాల్ మందమర్రి గాని అదేవిధంగా కొత్తగూడెం గాని ఇల్లందు గాని ఇంకా మిగిలిపోయిన సింగరేణి స్థలాల సంబంధించి ఒక కమిటీ ఏర్పాటు చేసుకొని వెనివెంటనే వారికి పట్టాలు చేయాలని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆదేశించడం జరిగింది వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్న ఇంకా కూడా సింగరేణి కార్మికులకు గాని ఈరోజు గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే కార్యక్రమం ఆనందంగా పేదవాడి ఇల్లు పూర్తి స్థాయిలో పూర్తి చేసుకునే విధంగా సొంత ఇంటి కల నెరవేర్చుకునే సంకల్పంతో మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అదే విధంగా పేదవారికి సమావేశం అనే సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని ఆ గణేశుని శుభ ఆశీస్సులు కోరుతూ లోకకల్యాణం గురించి, ఈ ప్రాంత ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మేము అందించే సన్న బియ్యం కూడా పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని వారు తెలియజేసినారు .ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్స్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



# మతిమరుపు సాధారణమే అనుకుంటున్నారా....?

**జాగ్రత్త.. అల్జీమర్స్ కావొచ్చు.....!**

**జ్ఞాపకశక్తిలో నిరంతర మార్పులను నిర్లక్ష్యం చేయొద్దు...**

**సకాలంలో వైద్య పరీక్షలు, తగిన చికిత్సతో మెరుగైన జీవనానికి అవకాశం: న్యూరోఫిజిషియన్ డాక్టర్ మహ్మద్ మోసీన్....**



**నిజామాబాద్, అక్షిత బ్యూరో:** జ్ఞాపకశక్తి తగ్గడం, పదేపదే విషయాలు మరిచిపోవడం, పరిచయమైన వ్యక్తులను గుర్తుపట్టలేకపోవడం వంటి లక్షణాలను వృద్ధాప్యంలో సహజంగా వచ్చే మతిమరుపుగా భావించి నిర్లక్ష్యం చేయొద్దని నిజామాబాద్ మెడికవర్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ న్యూరోఫిజిషియన్ డాక్టర్ మహ్మద్ మోసీన్ సూచించారు. అల్జీమర్స్, డిమెన్షియా వంటి సమస్యలను తొలిదశలో గుర్తించి వైద్యుల సలహా తీసుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు.

ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 21న ప్రపంచ అల్జీమర్స్ దినోత్సవం నిర్వహిస్తూ అల్జీమర్స్ వ్యాధి, డిమెన్షియా, జ్ఞాపకశక్తి లోపాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. అల్జీమర్స్ వ్యాధి డిమెన్షియాకు ప్రధాన కారణాల్లో ఒకటిగా ఉండి, క్రమంగా జ్ఞాపకశక్తి, ఆలోచనా సామర్థ్యం, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, రోజువారీ కార్యకలాపాలపై ప్రభావం చూపుతుంది.

**ఏ లక్షణాలను గమనించాలి..**

ఇటీవల జరిగిన విషయాలను పదేపదే మరిచిపోవడం, ఒకే విషయాన్ని పదేపదే అడగడం, వస్తువులను ఎక్కడ పెట్టారో గుర్తుకు రాకపోవడం, పరిచయమైన వ్యక్తులను లేదా ప్రదేశాలను గుర్తుపట్టడంలో ఇబ్బంది పడటం, మాటల్లో సరైన పదాలు గుర్తుకు రాకపోవడం, రోజువారీ పనులు చేయడంలో ఇబ్బందులు ఎదురవడం వంటి మార్పులు నిరంతరం కనిపిస్తే వైద్యుల సలహా తీసుకోవాలని డాక్టర్ మహ్మద్ మోసీన్ సూచించారు.

**వయస్సు కారణమని కొట్టిపారేయొద్దు..**

వయస్సు పెరిగే కొద్దీ అప్పుడప్పుడు విషయాలు మర్చిపోవడం జరగవచ్చని, అయితే జ్ఞాపకశక్తి సమస్యలు వ్యక్తి రోజువారీ జీవితాన్ని ప్రభావితం చేసే స్థాయికి చేరితే తప్పనిసరిగా వైద్యపరమైన పరిశీలన అవసరమని తెలిపారు. ముందుగానే సమస్యను గుర్తించడం ద్వారా రోగి పరిస్థితికి అనుగుణంగా వైద్య సలహా, చికిత్స, సంరక్షణ అందించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

**కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకం**

అల్జీమర్స్ లేదా డిమెన్షియాతో బాధపడుతున్న వారిని నిర్లక్ష్యం చేయకుండా కుటుంబ సభ్యులు సహనం, ఆప్యాయతతో అండగా నిలవాలని డాక్టర్ సూచించారు. బాధితులను ఒంటరిగా ఉంచకుండా వారి రోజువారీ కార్యకలాపాల్లో అవసరమైన సహాయం అందించడం, వైద్యుల సూచనలను పాటించడం ద్వారా మెరుగైన సంరక్షణ అందించవచ్చన్నారు.

**మెదడు ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం**

రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్ వంటి ఆరోగ్య సమస్యలను నియంత్రణలో ఉంచుకోవడం, క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయడం, సమతుల ఆహారం తీసుకోవడం, మానసికంగా చురుకుగా ఉండే కార్యక్రమాల్లో పాల్గొనడం, సామాజిక సంబంధాలను కొనసాగించడం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లకు ప్రాధాన్యం ఇవ్వాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.


**డాక్టర్ మహ్మద్ మోసీన్ వివరాలు**

డాక్టర్ మహ్మద్ మోసీన్ ఎమ్ బి బి యస్, ఎండీ (జనరల్ మెడిసిన్), డిఎమ్ (న్యూరాలజీ) అర్హతలతో నిజామాబాద్‌లోని మెడికవర్ హాస్పిటల్స్‌లో కన్సల్టెంట్ న్యూరోఫిజిషియన్గా సేవలందిస్తున్నారు. ఆయన వైద్య పరిధిలో అల్జీమర్స్ వ్యాధి, డిమెన్షియా, జ్ఞాపకశక్తి లోపాలు, పార్కిన్సన్స్ వ్యాధి తదితర నరాల సంబంధిత సమస్యలు వున్నా వారికీ చికిత్సలు అందిస్తున్నారు.

జ్ఞాపకశక్తిలో వచ్చే మార్పులను చిన్న సమస్యగా భావించకుండా.. లక్షణాలు కొనసాగితే సకాలంలో న్యూరాలజిస్ట్‌ను సంప్రదించాలి. అల్జీమర్స్‌పై అవగాహన పెంచడం ద్వారా బాధితులకు, కుటుంబాలకు అండగా నిలవాలని డాక్టర్ మహ్మద్ మోసీన్ సూచించారు.

## వార్డు మెంబర్ కుటుంబానికి సర్పంచ్ చేయూత

**పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించిన ముద్దం సునీత వీరారెడ్డి**



**తొర్రూర్ అక్షిత న్యూస్:** తొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ 9వ వార్డు మెంబర్ కిన్నెర నగేష్ మాతృమూర్తి కిన్నెర ముత్యాలి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఆదివారం దశదినకర్మ సందర్భంగా ఆ కుటుంబానికి స్థానిక సర్పంచ్ ముద్దం సునీత వీరారెడ్డి రూ.10,000వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రాగడ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిరిపాటి విశాల్, షాట్ అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డి, బీజేపీ మండల రూరల్ అధ్యక్షుడు గట్టు రాంబాబు గౌడ్, మాజీ ఎంపీటీసీ కొత్తూరు బ్రహ్మయ్య మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## పేదోడికి ఇల్లు లేదు.. ఫామ్‌హౌస్‌లు మాత్రం నిర్మించుకున్నారు: బీయంఆర్

**అధికారాన్ని అడ్డు పెట్టుకుని ఫామ్‌హౌస్‌లు నిర్మించుకున్నారు..**

**పైలెట్ రోహిత్‌రెడ్డి ఫామ్‌హౌస్‌పై సమగ్ర విచారణ జరపాలి..**



**తాండూరు అక్షిత ప్రతినిధి:** బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో నిరుపేదల జీవితాల్లో ఆశించిన మార్పు రాలేదని, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి ఆరోపించారు. పేదలకు కనీసం ఇల్లు కూడా నిర్మించి ఇవ్వలేదని, అదే సమ యంలో బీఆర్ఎస్ నాయకులు అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఫామ్ హౌస్‌లు నిర్మించు కున్నారని, విమర్శించారు. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో గత బీఆర్ఎస్ పాలనకు సంబంధించిన ఫామ్‌హౌస్‌లు, ప్రభుత్వ భూముల ఆక్రమణల అంశాలను కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులతో కలిసి మనోహర్ రెడ్డి పరిశీ లించారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ కోసం ప్రజలు చేసిన పోరాటం ఫలాలు సామాన్యులకు అందాల్సి ఉండగా, గత పదేళ్ల పాలనలో ఒక కుటుంబానికే ఎక్కువ ప్రయోజనం చేకూరిందని, మనోహర్ రెడ్డి ఆరోపించారు. కల్వకుంట్ల కుటుంబంతో పాటు బీఆర్ఎస్‌కు చెందిన ప్రజా ప్రతినిధులు ఫామ్‌హౌస్‌లు నిర్మించు కున్నారని, మనోహర్ రెడ్డి విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి సంబంధించిన ఫామ్‌హౌస్ భూమిలో నిర్మాణాలపై సమగ్ర విచారణ జరిపించాలని, ఆయన డిమాండ్ చేశారు. ఫామ్ హౌస్‌లకు సంబంధించిన వివాదాస్పద అంశాలపై ప్రభుత్వం పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయాలని, కోరారు. గత పాలనలో చోటుచేసుకున్న పరిణామాలపై యువత కూడా ఆలో చించాలని, ప్రజలకు ఎలాంటి పాలన అందించారో సమీక్షించు కోవాల్సిన అవసరం ఉందని బీయంఆర్ అన్నారు.

ఈ పర్యటనలో ఎంపీలు మల్లురవి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, బల్మూర్ వెంకట్, ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, ఈర్లపల్లి శంకర్, నవీన్ యాదవ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా రావుల రవీంద్రనాథ్ రెడ్డి 83వ జన్మదిన వేడుకలు

**వనపర్తి ,అక్షిత న్యూస్:** మాజీ అలంపూర్ శాసనసభ్యులు, సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ప్రముఖ నాయకులు రావుల రవీంద్రనాథ్ రెడ్డి 83వ జన్మదిన వేడుకలు వనపర్తి జిల్లా కానాయపల్లిలోని ఆయన నివాసం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, రాజకీయ సహచరులు, వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువురు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

**వ్యవసాయ కుటుంబం నుంచి రాజకీయ ప్రస్థానం**

రావుల రవీంద్రనాథ్ రెడ్డి వ్యవసాయ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన వ్యక్తిగా ప్రజా జీవితంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్నారు.

తండ్రి రావుల కిష్టారెడ్డి, తల్లి వెంకటమ్మ దంపతుల పుత్రరత్నంగా జన్మించిన ఆయన చిన్ననాటి నుంచే కుటుంబ విలువలు, క్రమశిక్షణ, ప్రజల పట్ల బాధ్యత వంటి అంశాలను అలవర్చుకున్నారని ఆయన అభిమానులు పేర్కొంటారు.

వ్యవసాయ కుటుంబ జీవన విధానాన్ని దగ్గరగా చూసిన అనుభవం ఆయన ప్రజా జీవితంలోనూ ప్రతిబింబించిందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలు, రైతుల కష్టాలు, సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించుకోవడంలో ఆ నేపథ్యం దోహదపడిందని శ్రేయోభిలాషులు గుర్తుచేశారు.

**సుదీర్ఘ రాజకీయ అనుభవం**

రావుల రవీంద్రనాథ్ రెడ్డి గారు రాజకీయ రంగంలో సుదీర్ఘకాలం కొనసాగుతూ ప్రజా జీవితంలో తనదైన ముద్ర వేశారు. అలంపూర్ శాసనసభ్యులుగా పనిచేసిన కాలంలో ప్రజా సమస్యలను శాసనసభ వేదికగా ప్రస్తావిస్తూ, నియోజకవర్గ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేసినట్లు ఆయన అభిమానులు గుర్తుచేశారు.

దశాబ్దాల రాజకీయ అనుభవంతో అనేక మంది రాజకీయ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో ఆయనకు సన్నిహిత సంబంధాలు ఏర్పడ్డాయి. రాజకీయ పరిణామాలను దగ్గరగా గమనించిన అనుభవజ్ఞుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని పలువురు పేర్కొన్నారు.




ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, రావుల రవీంద్రనాథ్ రెడ్డి సుదీర్ఘ రాజకీయ అనుభవం, ప్రజలతో ఆయనకున్న అనుబంధం, గ్రామీణ నేపథ్యం నుంచి ఎదిగిన తీరు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.

83వ జన్మదినాన్ని పురస్కరించుకుని రావుల రవీంద్రనాథ్ రెడ్డికి కుటుంబ సభ్యులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, రాజకీయ సహచరులు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్**

**ఈ నెల 27న రాయికల్ శ్రీ చెన్నకేశవనాథ ఆలయం లో వేడుకలు**

**"డిజిటల్ అజెండా మరియు కృత్రిమ మేధస్సుతో పర్యాటక రంగం పునర్‌రూపకల్పన" ఈ ఏడాది థీమ్**



**జగిత్యాల అక్షితబ్యూరో:** ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 27న జగిత్యాల జిల్లాలోని రాయికల్ మండల కేంద్రంలోని 'శ్రీ చెన్నకేశవనాథ ఆలయం (త్రికూటాలయం)' లో వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. పర్యాటక రంగం ప్రాధాన్యత, ఆర్థిక అభివృద్ధి, ఉపాధి కల్పన, సాంస్కృతిక మార్పిడి, సుస్థిర అభివృద్ధిలో పర్యాటక రంగం పోషించే కీలక పాత్రపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.

2026 సంవత్సరానికి "డిజిటల్ అజెండా మరియు కృత్రిమ మేధస్సుతో పర్యాటక రంగం పునర్‌రూపకల్పన" అనే థీమ్‌ను నిర్ణయించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని పర్యాటక ప్రదేశాల ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేస్తూ, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించే విధంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

జగిత్యాల జిల్లాలో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను రాయికల్ లోని 'శ్రీ చెన్నకేశవనాథ ఆలయం (త్రికూటాలయం)' లో నిర్వహించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

జిల్లాలోని చారిత్రక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక, పర్యాటక ప్రాధాన్యత కలిగిన ప్రాంతాల విశిష్టతను ప్రజలకు తెలియజేస్తూ పర్యాటక రంగ అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

## విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి



**వలిగొండ/అక్షిత న్యూస్:** విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి చెందిన ఘటన వలిగొండ మండలంలోని వేములకొండ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన పూర్తి వివరాల ప్రకారం వలిగొండ మండలంలోని వేములకొండ గ్రామానికి చెందిన ఏనుగుల ఐలయ్య (41) తన వ్యవసాయ బావి వద్ద మోటారు పనిచేయకపోవడంతో ట్రాన్స్ఫార్మర్ వద్దకు వెళ్లి ఏబి స్విచ్ ను వేయగా ప్రమాదవశాత్తు చేతి వేళ్లకు షాక్ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. దీనిపై మృతుని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుకున్నట్లు వలిగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

## మాల మహానాడు నూతన గ్రామ కమిటీ ఎన్నిక



**చేర్యాల అక్షిత ప్రతినిధి:** చేర్యాల మండలంలోని కొత్త దొమ్మాట గ్రామంలో ఆదివారం మాల మహానాడు జాతీయ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో నూతన మాల గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన వారిలో మాల కమిటీ గౌరవ అధ్యక్షులుగా తాండ్ర సత్తయ్య, మాల కమిటీ అధ్యక్షులు గా తాండ్ర నర్సింలు,ఉపాధ్యక్షులు గుజక కనకయ్య, తాండ్ర ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి తాండ్ర వెంకటేష్, కోశాధికారి తాండ్ర కనకయ్య , సోషల్ మీడియా తాండ్ర సాగర్, తాండ్ర చందు,సాదుల రాకేష్ , ముఖ్య సలహాదారులు తాండ్ర ఆంజనే యులు , సలహాదారులు తాండ్ర చంద్రయ్య , వంగపల్లి నరసయ్య, సమాధుల బిక్షపతి, తాండ్ర పరమేశ్వర్, తాండ్ర సంపత్, తాండ్ర వెంకటేష్ , తాండ్ర బాలరాజు, తాండ్రరాజు లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. మన మాలలకు జరుగుతున్న అన్యాయంపై మరియు అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల కులస్తుల పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## డీజేలకు ఎటువంటి అనుమతులు లేవు, మద్యం సేవించి నిమజ్జనలో పాల్గొనరాదు

**నిమజ్జనం సందర్భంగా విద్యుత్ ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: మండల ఎస్సై పవన్ కుమార్**




**చిన్నంబావి, అక్షిత న్యూస్:** మండల పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక నిమజ్జన కార్యక్రమాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా నిర్వహించుకోవాలని మండల ఎస్ ఐ పవన్ కుమార్ సూచించారు. నిమజ్జనం సందర్భంగా విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డీజేల కు ఎటువంటి అనుమతులు లేవు, మద్యం సేవించి నిమజ్జన కార్యక్రమాల్లో పాల్గొనరాదని సూచించారు. విగ్రహాలను తరలించే సమయంలో వాహనాలపై సురక్షితంగా ఏర్పాటు చేసుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. నిమజ్జనం సమయంలో లోతైన నీటిలోకి వెళ్లవద్దని, పిల్లలు మరియు వృద్ధులను ప్రత్యేకంగా జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఎలాంటి గొడవలు, ఘర్షణలకు తావివ్వకుండా శాంతియుతంగా కార్యక్రమాలు నిర్వహించాలని, అగ్ని ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం. అందరూ పోలీసులకు సహకరించి వినాయక నిమజ్జనాన్ని సురక్షితంగా, సంతోషంగా నిర్వహించుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించిన కఠిన చర్యలు తప్పవు అని ఎస్ ఐ పవన్ కుమార్ అన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కేజీబీవీ విద్యార్థులు ఎంపిక

**కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కంది భవాని**



**చౌటుప్పల్/ అక్షిత న్యూస్:** విద్యార్థులకు క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఏర్పడుతుందని కేజీబీవీ పాఠశాల స్పెషలాఫీసర్ కంది భవాని అన్నారు. ఈనెల 20వ తేదీ ఆదివారం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యాదాద్రి జిల్లాస్థాయి సౌత్ జోన్ అథ్లెటిక్స్ ఎంపికలు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించారు.ఈ క్రీడలలో తమ పాఠశాల నుంచి పాల్గొన్న విద్యార్థులు విజయం సాధించి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు స్పెషల్ ఆఫీసర్ కంది బావని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఈనెల 26,27 వ తేదీలలో హనుమకొండ జిల్లాలోని జవహర్లాల్ నెహ్రూ అథ్లెటిక్ స్టేడియంలో 12వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ అండర్- 14, అండర్ -16, అండర్- 18 బాల బాలికల అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ క్రీడా పోటీలు నిర్వహించనున్నారని,తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ క్రీడలకు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. అండర్- 18 విభాగంలో జి సిరి,ఆర్ రమ్యశ్రీ, ఎం సిరి,అలాగే అండర్- 16 విభాగంలో ఎస్కే సన, బి మాన్విత, అండర్ -14 విభాగంలో వి చరిత, ఎస్.కె నజియా ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఎంపికైనట్లు వెల్లడించారు. రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొని విద్యార్థులు విజయం సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను, విద్యార్థులను క్రీడల్లో నిష్ణాతులుగా తీర్చిదిద్దిన పీఈటి అనితను స్పెషల్ ఆఫీసర్, పాఠశాల,కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు.

## రోహిత్ రెడ్డి ఆస్తులపై విచారణ అనడం హాస్యాస్పదం: రుద్ర పాటిల్

**రోహిత్ రెడ్డిపై విమర్శలకు ముందు ఎమ్మెల్యే సమాధానం చెప్పాలి..**

**తాండూరు ప్రజలకు ఎమ్మెల్యే తీవ్ర అన్యాయం చేస్తున్నారు..**



**తాండూరు అక్షిత ప్రతినిధి:** మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆస్తులపై విచారణ జరపాలని, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి డిమాండ్ చేయడం హాస్యాస్పదంగా ఉందని, తాండూరు బీఆర్ఎస్ నాయకుడు రుద్ర పాటిల్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నిర్వహించిన మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు.

రోహిత్ రెడ్డి ఆస్తులు, ఫామ్ హౌస్‌పై విచారణ జర పాలని, డిమాండ్ చేసే ముందు తాండూరు నియోజకవర్గంలో జరుగు తున్న భూకబ్జాలు, ప్రభుత్వ భూముల వ్యవహారాలపై విచారణ జరిపించాలని, రుద్ర పాటిల్ డిమాండ్ చేశారు. తాండూరు పట్టణ పరిధిలోని సర్వే నంబర్లు 111, 135, 130లో ఉన్న విలువైన ప్రభుత్వ భూము లపై సమగ్ర విచారణ జరిపించాలని, కోరారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ, భూవ్యవ హారాలపై ఎమ్మెల్యే సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

తాండూరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి పొరుగు నియోజకవర్గమైన కొడంగల్‌పై ఎక్కువగా దృష్టి సారిస్తున్నారని,రుద్ర పాటిల్ ఆరోపించారు. తాండూరు కు రావాల్సిన నిధులు, ప్రభుత్వ కాంట్రాక్టులు, ఇంటిగ్రేటెడ్ స్కూల్, తాగు నీరు, సాగునీటి కేటా యింపులు తదితర అభివృద్ధి కార్యక్రమాలను కొడంగల్‌కు తరలి స్తున్నారని, విమర్శించారు. దీనివల్ల తాండూరు నియోజకవర్గ ప్రజలకు అన్యాయం జరుగుతోందని, అన్నారు. తాండూరు అభివృద్ధి, ప్రజల సమస్య లపై దృష్టి పెట్టకుండా ఇతర ప్రాంతాలకు నిధులు తరలిస్తున్నారన్న ఆరో పణలకు ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని, రుద్ర పాటిల్ డిమాండ్ చేశారు. తాండూరు నియోజకవర్గాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని, ఆయన డిమాండ్ చేశారు.